శనిపట్టు

[కథ]

శ్రీ మా. గోఖలే

"ఓ ఏ విండోస్ నర్సిమ్మయ్యా గోరూ?" తాడుగట్టిన ఏలెడు చీపాకాయితో తోవటి నరసిమ్మయ్య కొట్టు ఆగగు మొత్తి కాడ నిలబడి, నరసిమ్మయ్యను కేకేసింది చేరాని కొచ్చిన నూడిగ నాగరత్తి.

"ఏం గావాలా?" యాలజూసి నరసిమ్మయ్యను ఓనీడిముక్క అడుక్కుందావంది, మొత్తకు కాత్తె ఎడంగా మసుకుకూర్చుకుండ ఏనాటి సుబ్బాయి నాగరత్తిని ఆ పెన్నేశాను, యవబానంలో ఏం సెయినూ తోసక.

"ముందులే తుమ్మముద్దు పడి మోకాలు వాసి అయ్యా కూకునుంటే, యీ మాతల్లేవో, మద్దానం పుల్లేసుకుంటొయ్యీ, సెట్లెక్కి కిందబడి మోసె యియ్యరుసుకొచ్చింది! ఏందో సెనేశరం గుండె—ఓ ఏవిండోస్? నీమశిని బంగారంగానూ, యినిపిచ్చుకోడేం!" అంది నాగరత్తి, యిసుగ్గా.

యుడ్డెంగిరాకీ నల్చుకు తింటుంటాన గురిగింజలకూకం ఓరికెసి తుండే, ఒత్తె పొయ్యే బేరగాళ్లకు అయ్యిస్యాన్నీ పద్దే పంపుతా, గుక్క పట్టుబట్టి ఒంటిసేతిమీద బేరం ఎగనడుపుతుండాడు నరసిమ్మయ్య.

"ఆఁయిదం వుండెదంటండీ నర్సిమ్మయ్య గోరూ?" మళ్లీ కేకేసింది నాగరత్తి.

"ఎవరికీ అర్జెంటున్నటాకు సింతపంకూ — వూఁ పుచ్చుకో - ఆఁ రొక్కం రానీ - ఎవరు గసగసాలూ? అట్టా చూస్తావేం రానీ - ఆఁ, ఏవండీ పంతులుగారూ?" అంటా గురిగింజల్తోగల్లా కొడ్తుండాడు నరసిమ్మయ్య.

రీటా

తలవెంట్రుకలను వెంచును

రీటా కుదుళ్లకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెంట్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెంట్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెంట్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులకు రీటా అమోఘముగా పనిచేయును. వేనకు వేలువాడి గుణమును పొందియున్నారు. మీరు కూడా నేటినుండియే రీటా వాడుడు. రీటా ప్రతి చోట దొరకును వెల సీసా 4 అణాలు.

రీటా హెయిర్ టానిక్

రు 500 లు బహుమతి

సిద్ధశక్తికవచ

దీనిని వాడటంవల్ల మీరు ప్రేమించు భార్యగాని, భర్తగాని మీకు వశ్యులగుదురు. వర్తకం, సౌఖ్యం, పరీక్షలు, ఆరోగ్యం, అభివృద్ధి, మంచి ఉద్యోగం, ప్రేమ వ్యవహారాల్లో జయం. రాజాస్థానమున మర్యాద, పేరు ప్రతిష్టలు; అనుకున్నట్లు వివాహం అయి భవిష్యత్తు ఒక అండగా వుండును. పిల్లలు కావా లనుకొనువారు రెండు కవచాలను ధరించాలి. ఒకటి పురుషుడు రెండవది స్త్రీ. వెల. రాగికేసు రూ 1-15-0. వెండికేసు రు 2-12-0.

ఆ సత్యమని ఋజువు చేయుచో రూ. 500/- లు బహుమతి. అది నిరుపయోగమగుచో వెల వాపసు చేయబడును. 11 (2-124)

SHRI ANAND SWAMI,
Post Box 61 (A. P. M.) LAHORE

= మెస్మరోల (రిజిస్టర్డు) =

ఎంగిలాలను నుండి నిర్దయుడ్డము ఒకరోజులో బహిష్టు స్త్రీలమునూ మారును. సర్వవిరోధములకు గ్యారంటీ. పోస్టేజితో సహా రు. 2-8-0 బాబులు ఆంగ్లమున వ్రాయుడు.

Dr. B. K. BHADURY
SIRAJGANJ, (A. W.) BENGAL.

"ఏందండోవ్, పెబ్బరీసుక యీతల పారెయిటానికి మాగనం సేత్తుండావుగానీ-కాత్తె చనగపప్పు పెట్టూ ఎల్లాల?"

"నీపిల్ల పడిచావా—ఒరే వీంయ్ దీన్నం గతి మ్యాడా"

"ఒనే పోనేంలే ఆతలికి—నీగ్గారు సెబుతుంటే?" అంటా సెయ్యూపిచ్చాడు పుగాకు పాయకొచ్చిన తెలగయిరాయ్య.

"నూ ఎవురయ్యోవ్ సెప్పుగ్గడకుమల్లే? రావణాబ్బెమ్మ మంత్రిగాడి పట్టా?" అంటాయవారం పాకానికి రాకతలికే పల్లె రాత్తానపడింది నాగరత్తి, పుప్పగల్లుండ పరికిణీబొడ్డో దోపుకుంటా.

"అయ్యో నా మడిసి సావా! యీ దుంపట్టు ఒత్తె నని యింతాల్చేం సేశా నేంగీ! అయ్య కేక లేత్తాడేవో! మొదులే మోకాల్సిప్పు వాసుంటే, బాదమీన నన్నియ్యాల మీ దిరగనూకడూ, యింతసే సేంసేత్తుండానని? యీ తుమ్మముద్దు పడి సావా! యాణ సోటు లేనట్టు అయ్యకాలిమీనే పడాలా! నాగరత్తి యీడనని అరుసుకొంటాగోన కొత్తుంటేనే ఒల్లు నీలు కారుద్ది. యిగ బాదమీన కూసునుండాడు, 'ఆఁయిదంతే బొయ్యా' అంటా తోల్దీసి బూడూసులు కట్టకుండుంటూనూ? యీ నర్సిమ్మయ్య గల్లా కిట్టకొలవలోపడా! రూపాల్రూపాలు పాట్టకేసే ఏం రుద్దుకుంటాడు ముదమ్వపోడు! కొత్తె చనగపప్పు పెట్టమంటే— అయ్యకపులుసు కారింది పొదరమ్మ మీసకట్టు నూసే తలికి! యిహేఁ- యిహేఁ- అచ్చిరా ల్లేని కాణీ యిచ్చావే! సమ్మసంబంధ తెల్లారి పేసి నూసుకుండేతలికి!... పచ్చి యాడుండాడ్లో అన్న! కిట్ట కొలవ మట్టి పనికి పోయి, సిలువుఁ పట్టుండ కొండబ్బుదొరికితే, రెన్నాలు అరగతోవిఁ అరగతోవిఁ పుగాకు కొనను శాతగాక ఏంకుతినపడిపొయ్యాడు!.....నిండుపొనం ఎటపాయిందీ బగమంతుడికే తెలవాల! మెడకింద కాత్తెపురుపు లేసుత్తే, మానపను యీవైద్దికుల కాతనవకపాయినే! యిగ యీజనం యింకెటనబ్బా బతకటం? అందరికీ యిట్టాటికర మందుకు పట్టుద్దీ? డాబుసర్కి కాల్లు గెడ్డాను పట్టుకబతివిలాడంగ బతివిలాడంగా! పచ్చియిండీసని పాడిసి తద్దార్న ఎటో వూరికి లగెత్తుకెల్లే. పుండు నూడబోతే మడిసిని యి కూయాలో రేపో మింగొచ్చేట్టుంజే! చరే యింకేవుందీ-ఎల్లి యీరబెమ్మశార్ని ఎతుక్కుంటా ఆయిన కాళ్లు వాతేసుకుంటే' 'డాక్టరిమందుముంగల నాదేంపని సేసుద్దీ' అంటా లంకేసుకూర్చుకుండే! రూపాయిట్ల సేతిలో ఎట్టి, అంటరానోళ్లం మాగతేం కావాలంటా అయ్యపానాళారాలు పడ్తుంటే, మడిసికి ఎటనో బుద్ధిదిరిగి, బచ్చిబెత్తెను పట్టి మెడకింద తాపి ఎల్లిపాయే! అది ఆడిపానాలు మింగనొచ్చింది గానీ లేకుంటే ఎప్పుడో యిండీసని పాడుపుకే లెగిసికూకొబొయ్యూమా?...చరే వూరెల్లిన డాబుసరి తిరిగొచ్చాడు. అయ్య లగెత్తికెల్లి మల్లీ కాల్లు పట్టుకుండాడు నుమ్మల రచ్చించమని.

'మీ పిల్లోడు ఎట్టుండాడు'? అన్నాడు డాబుసరు.

"రెత్తిరీ పొనులూ అల్లాడిపోతుండాడు!" అన్నాడు అయ్య.

'ఒ లేంది'? అన్నాడు డాబుసరు.

'తవురు లేకుంటే యీమద్దియూర బెమ్మశార్లుగోరు పట్టీ ఏశాడు' అన్నాడు అయ్య.

'సరే బెమ్మశారిదగ్గిర కెల్లు!' అంటా బైస్కోలెక్కాడు డాబుసరు.

'బుద్ధి గెడ్డి తింద!' అన్నాడు అయ్య, బైస్కోలెంట లగెత్తుతా.

'పో ఆతలికి పో' అన్నాడు డాబుసరు, పుసి ఎక్కిత్తా.

"సెంపలేసుకుంటుండా, పిల్లోణ్ణి రచ్చించండి దొరా?" అని కేకేశాడు అయ్య.

ఎల్లిపోయింది బైస్కోలు.

హుఁ!.....

బెమ్మశారి సెన్నాపట్టం ఎల్లాడు.

మంగల నాగబూసి దొండాకుపసరన్నాడు. పాపయ్య బెమ్మజెవుఁపుడు పాలన్నాడు. యీటితో అన్న మెడకు రంధ్రం పడి, దప్పిక దప్పికంటా తాగేనీలు రంధ్రం కుండా కాత్తా, యాట తన్నుకుండట్టు గిజగిజ కొట్టుకు పానం యిడిశాడు.....

ఒల్లంతా ఒక్కపాలి జల్మని జలబరించింది నాగరత్తికి - ఆఁయిదం చీపాకాయ తాడు, సల్లొడెల్ల ఏల్లెంట దిగజారి 'ఝుప్' మంటా బూమికొరిగింది-"ఓయమ్మె" అంటా గబాల్న ఒంగి, తవిఁడి చీపాకాయ లేవనెత్తింది నాగరత్తి. "ఓయ్యో ఆయిదంకారి పోయిందీ."- రాత్తామీన సెయ్యేసి తవిఁడింది నాగరత్తి - దుమ్ములో బంకబంకగా పుప్పగల్లు కువ్వగా నేతికి తగిలింది- "వుయూఁ-పుప్పమూటూడిందీ-" అనరసింది నాగరత్తి గబాల్న రాత్తామీన పతికిలబడి, రెండు సేతులా పుప్పకువ్వ పరికిణీలోకి తోడ్తుండది, ఎక్కిట్లు సాగిత్తా -

"ఎవు రాడా, ఎవురే నువ్వూ?" అన్నాడు, రాత్తామీన కిర్రు సెప్పల్తో ఒత్తుండి ఆ మడిసెవుగో.

"ఆఁ - ?" అంటా దిక్కులు నూసింది నాగరత్తి, అందకారంలో.

"ఎవురే నువ్వూ?" అన్నాడామడిసిని గలబరించి, అది సోదరమ్మ కంటం.

'వుఁహుఁ - వుఁహుఁ'-అని ఎగిలీలుత్తా గబిక్కిన లెగిసి పల్లె కల్లి గబాబా లగెత్తి కల్లిఁది నాగరత్తి, చీపాకాయతో పర్కిణీ యిగట ఎత్తి పట్టుకుంటా.

"ఎవురే నువ్వూ? నీ పేరం మండా! చస్తున్నాం యీ నూదిగముశాళో—వూఁపట్టూ...యిహూచాల్లే కొఁపపు నవ్వూ!"

ఈ వారపు శుభాశుభాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జూన్ 14-వ తేదీ మొదలు జూన్ 20-వ తేదీ వరకు

[లగ్నఫలములను జన్మలగ్న చంద్ర (గోచార) లగ్నములననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు].

గ్రహస్థితి

రవి. (వృషభం) చంద్రుఁడు. (తుల, వృశ్చిక, ధనుర్మకరములు) కుజుడు (మీనం) బుధశనులు (వృషభం). గురు శుక్రులు (కటకం).

ధరలు

[గ్రహబల వీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలమనుపరిణీయములు కావు).

పట్టు, ప్రత్తి నూలు.

పట్టు నిలచియుండును. దేశీయప్రత్తి క్రమీణాధర హెచ్చునూచనలు కలవు. నూలు వ్యాపారము ప్రోత్సాహకరముగ కాన్పించినను క్లిష్టముగ యుండును.

బంగారు - వెండి

15 వరకు ప్రోత్సాహకరము. 16. 17 అస్థిరముగా నుండి 18 నుండి చలామణి తస్థ సూచనలు కలవు.

వాటాలు

చలామణి ప్రోత్సాహకరము కాదు.

ధాన్యములు - ఆహారవస్తువులు

పొట్లు ధాన్యములు అస్థిరముగా యుండును. పప్పుదినుసులు నిలచియుండును. నూనెధాన్యములు (వేరుశనగలు. మొ.) క్రమేణా కొంచెము కొంచెముగా హెచ్చును. కారపువస్తువులు కొనుట లాభకరము.

శుభముహూర్తములు

తే 16. బుధ త్రయోదశీ అనూరాధాయుక్త కటకమునకు, పగలు 10 గం॥ 10 ని॥ ప్రయాణ, నూతనవ్యాపారారంభములకు.

తే. 20 ఆది తృ. ఉత్తరాషాఢాయుక్త మేషమునకు రాత్రి 8-40. ప్రయాణాదులకు రహితం.

లగ్నఫలములు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 15 తర్వాత యత్నకార్యాల్లో ఆటంకం, కాలవిలంబం కలిగే సూచనలున్నై. ముఖ్యకార్యక్రమం అంతా తుదిలోపుగానే ముగించుకొండి. 17 దాకా ఆరోగ్యం బాగా యుండకపోవడం కానీ, వృత్తి వ్యాపార, కుటుంబ, వ్యవహారాల్లో మనస్సుకు నొప్పికలిగే పరిస్థితులు కానీ, కలగడంవల్ల మనోజాగుప్పకు వీలుంటుంది. ప్రయాణం 15 దాకా లాభకరం. 18. 19 ఇతరులను నమ్మవద్దు. మోసానికి వీలుంది.

వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా లన్నింటిలో కూడా మీదే పైచేయి. వ్యతిరేక పరిస్థితుల్లో సమయం కనిపెట్టి తప్పుకోవడం, అవసరంలో అవకాశాన్ని విని వినియోగించుకోవడం, సమయానికి తగు సహాయం కలుగుతుంది. ప్రయాణం జయప్రదంగా 18 వరకు సాగుతుంది. ప్రతికక్షులు వెనుకకు తగ్గుతారు. సారస్వతయత్నం సఫలం అవుతుంది. స్పెక్యులేషన్ లాభించదు. 15 శుభవార్త. నాంచారి సిద్ధి, 19 జలబు, అజీర్తి.

మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం మిశ్రమంగా వుండడంచేత వృత్తివ్యాపారాల్లో కొంత జాగ్రత్తవహించడం అవసరం. 14, 15 తేదీల్లో కలిగేసదవకాశాలు వినియోగించుకోలేకపోతారు. 16,17లో ఉత్తరప్రత్యుత్తరాలవల్ల మేలు, ముఖ్యపరిష్కారాల్లో లాభంకలిగే సూచన లున్నై. 18,19 లో ప్రయాణయత్నం అనుకూలిస్తుంది. 20 ఆరోగ్యం బాగా యుండదు. స్పెక్యులేషన్ తలపెట్టవద్దు.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో లగ్నంలో శుభగ్రహబలం బాగా యున్నా ధనాధిపతి వ్యయంలో చేరడంచేత, పెట్టుబడులు, పరిష్కారాల్లో మిసుల జాగరూకత అవసరం. త్వరపడి ఏపని చేయవద్దు. 14,15 తేదుల్లో భోజనశయనసౌఖ్యం సరిగా యుండదు. ప్రయాణం చేస్తే మిసుల శ్రమ కలుగుతుంది. చదువుకు ఆటంకాలు కలుగుతవి. చరాస్తి పరిష్కారం తలపెట్టవద్దు. 18,19 శుభవార్త, తృప్తి.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో మీగ్రహస్థితి చిన్నప్రయాణం సాగించడానికీ, అయినవారితో కుటుంబవ్యవహారములలో సలహాకూ, డబ్బు పరిష్కారాలు ముగించుకోడానికీ అనుకూలిస్తుంది. 14-15-20 తేదీలో తప్ప నూతనయత్నం చరాస్తిని పరిష్కారం తలపెట్టవద్దు. 16 నుండి 19 దాకా వృత్తి వ్యాపారాలు అనుకున్నట్లు నడవవు. జాగ్రత్త అవసరం.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో రాజ్యంలో రవి సంచారం వ్యయాధిపత్యంవల్ల మిసుల ప్రోత్సాహకరంగా యుండకపోయినా (లగ్న) రాజ్యాధిపతి పరివర్తనంవల్ల వృత్తివ్యాపారాల్లో అనకాశాలను సూచిస్తుంది. వినియోగించుకోడం, విరమించడం మీజన్మలగ్నబలాన్ని అనుసరించి యుంటుంది. ప్రయాణం అనుకూలించదు. ఆధ్యాత్మిక పరిశ్రమకూ, ఆచారానికీ, ఆటంకాలు కలుగుతవి. నూతనయత్నం 16-17 లాభకరం.

తుల

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యంగా 16-17-20 తేదీల్లో డబ్బు పరిష్కారాలూ, ముఖ్య కార్యముగింపులూ అవడం మంచిది. త్వరపడి పరిష్కార కాగితాల్లో చేవ్రాళ్లు పెట్టకండి. వెనుక విచారిస్తారు. ప్రయాణం 15 తర్వాత క్రమ కలిగిస్తుంది. సారస్వతయత్నం కొనసాగుతుంది. ముఖ్యకార్యక్రమం ఉత్సాహంతో సాగించలేకపోతారు. 19 హడావిడీ, దర్జా.

వృశ్చికం

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో అష్టమానికి శుభ వీక్షణం, రవి, ప్రవేశం. ఆరోగ్యంలో తేలవనితలు పుగా మార్పు కలిగించే సూచన లున్నవి. ఆహార విహారాల్లో జాగ్రత్త అవసరం. లగ్నానికి శనివీక్షణంవల్ల శుభప్రస్తావనలు ఆగిపోతవి. ప్రయాణం 16 తర్వాత క్రమ కలిగిస్తుంది. చరాస్తిపరిష్కారం నూతనయత్నం 18, 19, 20 ల్లోనే చేయండి, లాభిస్తుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారంలో పరిస్థితులు ముఖ్యంగా లన్నింటిలో కూడా క్రిందటి వారంలాగే యుంటవి కాని దూరప్రయాణ సంకల్పం చేస్తారు. వ్యాపారంలో తేలవని తేలంపుగా మార్పులు కలిగే సూచన లున్నై. జాగ్రత్తగా గమనించుకుంటుండండి. ఇరుగుపొరుగు వల్ల మనస్సుకు నొప్పికలుగుతుంది. కుటుంబ ఆర్థికస్థితులు మేలుగా యుంటవి.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

సప్తమంలో గురువు స్వోచ్ఛంలో యున్నా, తృతీయ వ్యయాధిపత్యం వల్ల మీకేమీ లాభించదు. శుక్ర సంబంధంవల్ల కొంత మేలు కలుగుతుంది.

ఈ వారంలో రవిచలనం మీ ఉద్దేశ్యాలను కార్యక్రమంలో యుంచడానికి, స్థిరాస్తి పరిష్కారాలకూ, ఉద్యోగంలో లాభం కలుగడానికీ అనుకూలిస్తుంది. ఆరోగ్యవృద్ధి కలుగుతుంది. వ్యాపారంలో అనకాశాలు కలుగుతవి. కాని చాలామంది వినియోగించుకోలేరు. నూతనయత్నం 17 తర్వాత వద్దు.

కుంభం

(ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1. 2. 3. పాదాలు)

ఈ వారంలో 17 దాకా యత్నకార్యాల్లో తలంచినంత ముందుకు పోలేకపోతారు. మీ మనోదౌర్బల్యమే ఇందుకు కారణం. ధనానికి గురువృష్టి మంచిదే అయినా శుభ సంబంధంవల్ల అవకాశాన్ని వినియోగించలేకపోతారు. కర్చు హెచ్చుతుంది. ప్రయాణం సాగదు. పరిష్కారాలేమీ తలపెట్టవద్దు. ఉద్యోగస్థితి మేలుగానే యుంటుంది. 20 యత్నలాభం.

మీనం

(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 17 దాకా వృత్తివ్యాపారాల్లో ఏవో ఆటంకాలు కలుగుతూనేయుంటవి. శుభసంకల్పం చేస్తారు కాని ప్రస్తుతం సాగదు. 14, 15 స్వల్పఅనారోగ్యానికీ, మనోవిచారానికి అవకాశముయుంది. 16, 17 ఇతరులసలహా పాటించవద్దు. ఆధ్యాత్మికంగా మేలుకలుగుతుంది చదువు, శాస్త్రపరిశీలనా సాగుతవి. ప్రయాణం సాగదు.

మదనకామేశ్వర లేహ్యం

మేహము, నిద్ర, కళ, నిస్తేజత, పక్షవాతము, అ... గమును హరించి మిక్కిలి వ్యవృద్ధిని, బలమును, ధాతువృద్ధిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 కులములు డబ్బీ రు. 1/8. ఇ. పి. రు. 0-9-0. వ్యాపులలాగు ఉచితము.

సి. వి. ఏ. అండ్ కంపెని, ఆయుర్వేదవనమూలం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)

FREE
Start independent and paying business of your own with little capital, valuable literature free. 9 (2-79)
Monthly Suraj No. 8, Lahore.

వసుమతి కన్నయ్యశెట్టి అండ్ సన్. టెలిఫోన్. 4025. తంతివలూపం GOLDWORKS.

ప్రేమ కమలములు సవరం బంగారు అభరణములు నీమపెంది సామానులు ...



ఎంత సంతోషంగా ఉన్నాడు!

యౌవనదశలో మంచి ఆరోగ్యంగా వున్నవారు ఎంత సౌఖ్యంగా వుంటారు! అశ్రద్ధ, దురలవాటులవలనే, చాలామంది ఆరోగ్యం చెడిపోతుంది. జీవశక్తి నశిస్తుంది.

శుక్రసంజీవన్ ధాతుపుష్టికి అపూర్వమైన ఆయుర్వేదౌషధము. అతిమధురంగా పనిచేసే ఔషధాహారమిది మందుకూపకంగా యిది నరాలను బాగుచేసి, బలం పట్టించును. ఇంద్రియశక్తినూ అభివృద్ధి చేస్తుంది. గుండెకు బలం పట్టునట్లు చేస్తుంది. ఆహారంగ్రాహి, యిది రక్తాన్ని, అస్థిసారాన్ని వృద్ధిచేస్తుంది. కండరాలకు బలపరుస్తుంది. శరీరానికి దారుఢ్యత కలిగించి, జీవశక్తిని చేకూరుస్తుంది.

ఆరోగ్యానికి, దారుఢ్యానికి పెన్నెముకే మూలాధారం. శుక్రసంజీవన్ పెన్నెముకలో కలియు నరాలకు, మెదడుకు నుంచి సూచనలిచ్చును.

అధ్యక్షుడ్యాక్టర్ జి. సి. కరంచంద్ఘోష్, ఎం. ఏ. ఆయుర్వేదాచార్య, ఎఫ్. సి. ఎస్. (లండన్), ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగవత్ పూరు కళాశాల రసాయనశాస్త్రాధ్యాయులు.

శుక్రసంజీవన్

యౌవన ఆరోగ్యాన్ని వృద్ధి చేస్తుంది.

అష్టాంగ లవణ్ జీర్ణశక్తిని వృద్ధిచేస్తుంది. జీవశక్తి తక్కువగా నున్న వారందరికీ, సాధారణంగా, జీర్ణకోశ బాధలు వుంటూనేవుంటే. అందుకని శుక్రసంజీవన్ కొనేటప్పుడు అష్టాంగలవణ్ కూడ కొనుక్కొనండి. అది త్వరలో గుణం కనిపిస్తుంది.

సాధన ఔషధాలయ - ఢక్కా.

ప్రశస్తమైన, ఆయుర్వేదౌషధములు తయారుచేయువారు.

బ్రాంచీలు, ఏజన్సీలు: ఇండియాలోను, విదేశాలలోను కలవు.

మద్రాసుబ్రాంచి:—17-వీ, బ్రాడ్వే :: మైసూరుబ్రాంచి:—115, నజీరపేట.

ఆంధ్ర, దత్తమండలములకు, సైజాంరాష్ట్రీయులకు సోల్ ఏజంట్లు:

శ్రీనివాస మెడికల్ & ఫ్యాన్సీ మార్టు,

రేపల్లె (గుంటూరుజిల్లా). అన్నిచోట్ల ఏజంట్లు కావలెను.

BSA-72.

● తక్కువ కరెంటు ఖర్చు
● అందమైన ఆకారము
● తృప్తికరముగా పనిచేయును



I. P. I.

క్యాష్‌మీర్ ఫ్యాను

తయారుచేసినది:

ఇండియా ప్యారమౌంట్ ఇండస్ట్రీస్.

మద్రాసు, దక్షిణజిల్లాకు రిజిస్టర్డు డీలర్సు:

రాజా అండ్ స్వామి,

ఎలెక్ట్రికల్ ఇంజనీర్లు,

పోస్టు బాక్సు 175 :: మద్రాసు.

బయో - టోన

మీబిడ్డల ఆరోగ్యమునకు

దివ్యమైన బయో కెమికల్ టానిక్. సహజసిద్ధమైన ఎముక పుష్టిని, ఆరోగ్యకరమైన దేహదార్ఢ్యమును చేకూర్చును. ఇది రుచిగానుండును. పిల్లలు దీనిని ఉల్లాసముతో సేవించెదరు. సీసా ఖరీదు రు 2-0-0. తపాలాఖర్చు అదనము. కోరినవారికి పూర్తివివరములు పంపబడును. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లమున వ్రాయుడు.

ROY & COMPANY.,
Princess Street. Bombay.2.

Printed & Published by S. Sambhu Prasad. at Andhra Patrika Press, No. 7. Thambu Chetty Street, G. T., Madras.